

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 4 నవంబరు 2025 పేజీలు 8


## టీఎంసీల తరలింపుతో
# 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది

### - సీఎం రేవంత్ రెడ్డి





**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలోని ఎస ఆర్బిసి టన్నెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మన్నేవారిపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు మంజూరైందని, ఉమ్మడి రాష్ట్రంలో 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి, టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించడం జరిగిందని, రూ. 1968 కోట్లతో టెండర్లు మంజూరు చేశారని అన్నారు. టన్నెల్ బోర్ మిషన్‌తో దేశంలోనే తొలిసారి ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు ఉపయోగిం చారని, 2014 వరకు కి.మీ టన్నెల్ పనులు పూర్తయ్యాయని తెలంగాణ ఏర్పడిన తరువాత పదేళ్లలో పది కి.మీ కూడా కేసీఆర్ పూర్తిచేయలేదని విమర్శించారు. రాజకీయ దురుద్దేశంతో హరీష్, కేసీఆర్‌ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారని. గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలనుకుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రపంచంలో 40 కి.మీ టన్నెల్ ఎక్కడా లేదని,ఇది పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని,ఆనాడు 2 వేల కోట్లు ఖర్చుతో ఈప్రాజెక్టు పూర్తయ్యేదని, ఇప్పుడు పెరిగిన అంచనాలతో 4600 కోట్లతో ఈ టన్నెల్ను పూర్తి చేయొచ్చుని అన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపో వడమే కాదు కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. కేసీఆర్ పదేళ్లలో 1 లక్షా 86 వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని, అందులో 1 లక్షా 5 వేల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారన్నారు. కృష్ణాలో మన వాటా మనం తీసుకోకపోవడం వల్ల ఆనీటిని ఆంధ్రా తరలించుకు పోతోందని, 299 టీఎంసీలు చాలు అని ఆనాడు హరీష్ సంతకం పెట్టి వచ్చారని, మన వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో దీనిపై మేం వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నాం అని అన్నారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీలు తీసుకు వెళ్లే ప్రాజెక్టు ఎక్కడా లేదని మేం అధికారంలోకి వచ్చాక పనులు మొదలు పెట్టాం అని దురదృష్టవశాత్తు 8 మంది కార్మికులు చనిపోయారు%ొ% మాకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాల ను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నంచేస్తున్నాం అని అన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డికిఆర్మీలో ఉన్న పరిచయాలతో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని, హరీష్ రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. తప్పులు చేసి, అప్పులు చేసి దోపిడీ చేశారనే ప్రజలు మిమ్మల్ని పక్కనబెట్టారని, ఈప్రాజెక్టు పూర్తిచేయక పోతే ఇక్కడి ప్రజలు మమ్మల్ని

మిగతా 2లో

## చేప పిల్లలను లక్ష్యం మేర పెంచేందుకు సకాలంలో చెరువుల్లో వదలాలి

### - మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి
### - జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

**గద్వాల సూర్య న్యూస్ :** జిల్లాలో చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు, లక్ష్యం మేర చెరువుల్లో చేప పిల్లలను సకాలంలో వదులుతున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, ఇతర జలాశయాల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమం పై సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్యశాఖ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్, డైరెక్టర్ నిఖిలతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్ని జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్లో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సీజన్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా వీటి పెంపకానికి రూ.123 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే చేప పిల్లల కొనుగోలుకు టెండర్ ప్రక్రియ పూర్తయిన కొన్ని జిల్లాల్లో చేప పిల్లలను చెరువుల్లో వదులుతున్నట్లు చెప్పారు. మిగతా జిల్లాల్లోనూ ఈ కార్యక్రమం ఈనెల 20 లోగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మాంసాహారంలో చేపలు తినే వారి సంఖ్య పెరగాలంటే ప్రజలకు వీటి ప్రయోజనం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల వంటి జలాశయాల వద్ద చేపల స్టాల్స్, ఐస్ ప్లాంట్స్ ఏర్పాటుచేసి ఆక్వా కల్చర్ అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు.

మిగతా 2లో



## రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ కృషి చేస్తుంది

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం వేపూరు, ముని మోక్షం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని. ఎన్నడూ లేని విధంగా ఈ ప్రజా ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇచ్చి వారి ఆర్థిక భరోసాను మరింత బలోపేతం చేసిందన్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని, ఎక్కడైనా వ్యక్తిగతంగా ధాన్యం కొనుగోలు చేస్తామని చెబితే నమ్మి మోసపోవద్దని , ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడింది, కాబట్టి అందరూ ప్రభుత్వ విధానాలనే నమ్మాలి" అని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో



# బిజెపిలో జోష్..!

- జిల్లాలో ఇటీవల భారీగా పెరుగుతున్న చేరికలు
- చక్రం తిప్పుతున్న బీజేపీ సీనియర్ నేతలు
- కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలే లక్ష్యం
- మరింత ముమ్మరంగా పార్టీలో చేరికలు, కార్యక్రమాలు
- గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ పటిష్టతకు పకడ్బందీ వ్యూహం



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ చంద్ర రావు సమక్షంలో ఏదుల మండలం చెన్నారం, గొల్లపల్లి గ్రామాల నుంచి బీజేపీలో భారీగా చేరికలు (ఫైల్)

**సూర్య వనపర్తి ప్రతినిధి:** రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీజేపీ వ్యూహాత్మకంగా చేరికలపై పావులు కదుపుతుండడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అప్రమత్తమవుతున్నాయి. జోరుమీదున్న బీజేపీ రాబోయే స్థానిక ఎన్నికల వరకు ఇటు కాంగ్రెస్ అటు బిఆర్ఎస్ పార్టీలకు ధీటుగా ఎదగాలని ప్రణాళికలు రచిస్తోంది. క్రమక్రమంగా గ్రామీణ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్, బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలపై గురి పెడుతున్నారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో తెలంగాణలో బీజేపీ పార్టీ జోరుమీద ఉండటంతో జిల్లాలో బీజేపీ పార్టీశ్రేణులు ఉత్సాహంగా కార్యక్రమాలు చేస్తున్నారు. ముఖ్యంగా యూత్‌ను టార్గెట్ చేసుకొని ఆ పార్టీ చేరికల పర్వాన్ని కొనసాగించాలని తలపెడుతున్నారు. ఇందులో భాగంగానే గత కొన్ని నెలల నుంచి గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువ కులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బీజేపీలో పెద్దసంఖ్యలో చేరుతున్నారు. రెండు నెలల క్రితం బీజేపీ మండల అధ్యక్షులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే.అరుణ సమక్షంలో ఏదుల మండలం నుంచి 100 బీజేపీ చేరారు. అలాగే గత అక్టోబర్ 19న రేవల్లి మండలం కేశంపేట పాత తండా నుంచి మాజి ఎమ్మెల్యే.గువ్వల బాలరాజు సమక్షంలో 100 మంది ఆయా పార్టీల నుంచి బీజేపీలో చేరారు. నవంబర్ 02న ఏదుల మండలం చెన్నారం బిఆర్ఎస్ నాయకులు

2లో

## 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది

(మొదటి పేజీ తరువాయి)





క్షమించరని, ఎట్టి పరిస్థితుల్లో ఎస్ ఎల్బీసీ టన్నెల్ పూర్తి చేస్తామన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్య తండా, నక్కలగండి తండా ప్రజలను ఆదు కుని, డిసెంబర్ 31 లోగాసమస్యలు పరిష్కరించే బాధ్యత మాది అని హామీ ఇచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేం అని, ఎన్ని అడ్డంకులు వచ్చినా తొలగొంచుకుని ప్రాజెక్టు పూర్తి చేసుకుందామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలకు నష్టం కలుగుతుందన్నారు.

## చేప పిల్లలను లక్ష్యం మేర పెంచేందుకు సకాలంలో చెరువుల్లో వదలాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయా జిల్లాల్లోని స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులను చేప పిల్లలను నీటిలో వదిలే కార్యక్రమంలో పాలుపంచుకునేలా అధికారులు నిబంధనల ప్రకారం పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 30% చేప పిల్లలను చెరువుల్లో వదిలి రాష్ట్రంలోనే ముందున్నామని తెలిపారు. జిల్లాలో సుమారు రూ. 2.50 కోట్ల నిధులతో 1.90 కోట్ల చేప పిల్లలను ఆయా చెరువుల్లో వదులుతున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 375 చెరువులు ఉండగా ప్రస్తుతం 236 చెరువుల్లో చేప పిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. మిగతా చెరువుల్లోనూ నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో స్పష్టత తీసుకొని, వాటిలోనూ చేప పిల్లల పెంపకానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు టీ మత్స్య మొబైల్ యాప్ గురించి ఇప్పటికే జిల్లాలో అవగాహన కల్పించామని, లబ్ధిదారులందరూ తమ వివరాలను ఇందులో నమోదు చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో రాజోలి, గట్టు, రేవులపల్లిలో చేపల మార్కెట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా మత్స్యశాఖ అధికారిని షకీలా భాను, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ కృషి చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, వేముల కృష్ణయ్య, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, చెన్నయ్య, మహిళా అధ్యక్షురాలు నవనీత, మైత్రి యాదయ్య, వేపూర్ వంకం యాదిరెడ్డి. గండిటీ నర్సిములు, రఘు దాసరి, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, వ్యవసాయ అధికారులతో పాటు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉడిత్యాల గ్రామములో విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

### - అధికారులకు వినతి పత్రం అందజేసిన మాజీ ఎంపీటీసీ ప్రదీప్ గౌడ్



**బాలానగర్ సూర్య :** బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామంలో పలు రకాల విద్యుత్ సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవు తున్నారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని తమ గ్రామానికి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు ప్రదీప్ గౌడ్ విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సోమవారం ఈ మేరకు విద్యుత్ ఏడి, ఏఈలకు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. గ్రామంలో 1978 సం?లో ఏర్పరిచినటువంటి కండక్టర్ ఉన్నందువలన తరచూ వైర్లు తెగిపోవడం ద్వారా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. అలాగే 24 గంటల సరఫరా ఇప్పటి వరకు తమ గ్రామానికి అందుబాటులో రాలేదని పేర్కొన్నారు. 3 అదనంగా 100 కు యు డి టీ ఆర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. లో వోల్టేజ్ సమస్యతో గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ప్రదీప్ గౌడ్ అధికారుల దృష్టికి తెచ్చారు.

## బీజేపీలో జోష్...!

(మొదటి పేజీ తరువాయి)



కేశం పేట తండ నుంచి మాజి ఎమ్మెల్యే. గువ్వల బాలరాజు సమక్షంలో బీజేపీలో చేరిక (ఫైల్)

వెంకటపతి రాజు ఆధ్వర్యంలో చెన్నారం, గొల్లపల్లి నుండి 100మంది బిఆర్ఎస్ కార్యకర్తలు జిజేపీ జిల్లా అధ్యక్షులు. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. అయ్యం గారి ప్రభాకర్ రెడ్డి, సబ్బి రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామ చంద్ర రావు సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.గత కొన్ని నెలల నుంచి బీజేపీ పార్టీలో ఆయా పార్టీల చేరికలతో పార్టీలో నయా జోష్ నెలకొంటోంది. బీజేపీ పార్టీ సీనియర్ నేతలైనా డి. నారాయణ, ప్రభాకర్ రెడ్డి, సబ్బి రెడ్డి,మాజి జడ్పి ఛైర్మెన్. లోక్ నాథ్ రెడ్డి, మాజి సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు మున్నూరు రవీందర్ తోపాటు ఇతర సీనియర్ నేతలు కలిసి పార్టీ బలోపేతం కోసం వ్యూహాత్మకంగా కొనసాగిస్తున్నారు. ఎక్కడైతే అధికార పార్టీ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బలంగా ఉందో అక్కడే ఆ పార్టీని దెబ్బకొట్టాలని సీనియర్ నేతలు వ్యూహరచన సాగిస్తున్నారు. గతంలో తమకు పరిచయాలున్న రాజకీయ నేతలందరినీ సమీకరిస్తూ బీజేపీవైపు రప్పిస్తున్నారు. బీజేపీ సీనియర్ నాయకులంతా సమన్వయంతో చేరికల పర్వానికి అండనిస్తుండడం కాంగ్రెస్,బిఆర్ ఎస్‌లకు మింగుడు పడడం లేదు. రాబోయే రోజుల్లో మరిన్ని గ్రామాలను లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల కార్యకర్తలపై బీజేపీ గురి పెట్టబోతోందంటు న్నారు. రాబోయే స్థానిక ఎన్నికల వరకు కాంగ్రెస్,టీఆర్ఎస్ పార్టీలను గట్టి దెబ్బకొట్టి ప్రధాన రాజకీయశక్తిగా ఎదగాలని ఆ పార్టీ నేతలు ఉవ్విలూరుతున్నారు.

**సరికొత్త వ్యూహాలు....** రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా బీజేపీ పార్టీ సీనియర్ నేతలు సమన్వయంతో బీజేపీలో చేరికను లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికోసం గానుపకడ్బందీగా పావులుకదుపుతూ కాంగ్రె స్, బిఆర్ఎస్ పార్టీలోని అసంతృప్తులు, అసమ్మతివాదులపై గురి పెడుతు న్నారు. ముఖ్యంగా ఇతర పార్టీలో నిరాదరణకు గురవుతున్న నేతలతో పాటు ఇప్పటి వరకు ఏఒక్క పదవికూడా నోచుకొనివారినిటార్గెట్ చేస్తూ వారందరిని బీజేపీ వైపు రప్పించే ప్రయత్నాలు చేపడుతున్నారు. ముఖ్యంగా యూత్‌నే టార్గెట్‌గా చేసుకొని పక్కా ప్రణాళిక అమలు చేస్తుండడం బీజేపీకి కలిస్తోంది. పార్టీ సీనియర్ నేతలు సమన్వయంగా వ్యవహరిస్తూ బీజేపీపార్టీ బలోపేతా నికి పావులు కదుపుతున్నారు.

**అప్రమత్తమవుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ :** ఇదిలా ఉండగా జిల్లా బీజేపీ పార్టీ గత కొన్ని నెలలుగా చాప కింద నీరులా కొనసాగిస్తున్న వ్యూహర చన తెలుసుకున్న అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అప్రమత్తమవుతు న్నాయి. గత కొద్దిరోజుల నుంచి వరు సగా తమ పార్టీ శ్రేణులు బీజేపీ వైపు ఆకర్షితులవుతున్న వ్యవహారాలపై ఆ పార్టీ నాయకులు సీరియస్‌గా స్పందిస్తున్నారు. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోతున్న వారిపై ఆరాతీస్తూనే అటు వైపు చూస్తున్న వారిపై కూడా దృష్టి పెడుతున్నారు. తమ పార్టీ నుంచి ఎవరు కూడా చేజారకుండా అవసరమైన మేరకు దిద్దుబాటు చర్యలు కూడా చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. బీజేపీ వైపు దృష్టి సారిస్తున్న వారిపై చర్చలు కూడా ఇప్పటికే మొదలు పెట్టారంటున్నారు.

**గోపాల్ పేట, రేవల్లి మండలల్లోనే ఎక్కువ చేరికలు...** గత కొన్ని నెలల నుంచి బీజేపీ పార్టీ గోపాల్ పేట, రేవల్లి మండలాల్లో దృష్టి పెట్టడంతో అక్కడి నుంచే బీజేపీలో చేరికలు ఎక్కువగా జరిగాయి.బీజేపీ ఇక గ్రామీణ ప్రాంతాల కు మరింత లోతుగా విస్తరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. వనపర్తి జిల్లా కేంద్రంలో యథావిధిగా ముమ్మరంగా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఇక పల్లె ప్రాంతాల్లోని యూత్‌ను పార్టీలోకి రప్పించే ప్రయత్నాలు మొదలుపెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీని కోసం గాను ప్రధాని మోడీ పథకాలు అస్త్రంగా పెట్టుకొని కాంగ్రెస్, టీఆర్ఎస్ కేడర్‌పై గురి పెట్టాలని యోచిస్తున్నా రు. ప్రస్తుతం యూత్‌లో బీజేపీ పట్ల క్రేజ్ పెరుగుతుండడం, ప్రధాని నరేంద్రమోడీ ప్రాధాన్యత విస్తరిస్తున్న కారణంగా యూత్‌ను తమ వైపుకు సులభంగా తిప్పుకోవచ్చుని బీజేపీ భావిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో బలమైన కేడర్‌ను నిర్మించుకోవడమే ప్రస్తుతం ఆ పార్టీ తన లక్ష్యంగా పెట్టుకుంటోంది. అవసరమైన మేరకు కొత్త కేడర్ ద్వారా సోషల్ మీడియాను వేదికగా చేసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆ పార్టీ నేతలు యోచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీని బలమైన శక్తిగా తీర్చిదిద్దడమే తమ ముందున్న ప్రధాన టార్గెట్‌గా బీజేపీ భావిస్తోంది.

## న్యాయవిద్య విశ్వజనీయమైనది- పియువిసిజి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** సోమవారం పాలమూరు విశ్వ విద్యాలయం అకాడెమిక్ బ్లాక్‌లోలా కళాశాల విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పియు వీసీ ఆచార్య జిఎన్ శ్రీనివాస్ మరియు జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ జడ్జి ఇందిరా హాజరయ్యారు.వీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయవిద్యకు ప్రస్తుతపరిస్థితుల్లో విస్తృతమైన అవకాశాలు సామాజికపరమైన ఆచరణ పుష్కలంగా ఉందని న్యాయ శాస్త్ర విద్యను అభ్యసించే విద్యార్థులు మంచి నైపుణ్యాలు అలవర్చుకొని చట్టపరమైన వ్యవస్థలపై లోతైన అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో ఉత్తమ వకీలుగా రాణించక తప్పదని అన్నారు పాలమూరు యూనివర్సిటీ లా కళాశాల ఎల్.ఎల్.బి. ఎల్.ఎల్.ఎమ్ విద్యార్థులకు నిర్వహించే ప్రోగ్రాంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. లా మరియు ఇంజనీరింగ్ కోర్సులద్వారా పాలమూరు పూర్తిస్థాయి విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించబడిందని విద్యార్థులందరూ ఇక్కడ వందరులనుఅధ్యాపకుల సేవలు వినియోగించుకుని భవిష్యత్తులో రాణించాలని అన్నారు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ జడ్జి ఇందిరా కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్‌ల ద్వారా కేసులను పరిష్కరించేదిశగా ప్రయత్నం చేయాలన్నారు. క్యాంపస్ నుండి కోర్టుకు అనుసంధానం ఏర్పడాలన్నారు .ఉత్తమ న్యాయమూర్తులుగా రాణించాలంటే న్యాయ విద్యపై సమున్నత దృష్టి సారించాలన్నారు.యూనివర్సిటీ కాలేజ్‌డీన్ ఆచార్య వెంకటేశ్వర్లు ఇప్పటివరకు వచ్చిన వివిధ చారిత్రక కేసులను ఉటంకిస్తూ న్యాయవ్యవస్థలో వచ్చిన పలు ప్రామాణిక విషయాలను ప్రస్తావించారు. ఆచార్యపూస రమేష్‌బాబు మాట్లాడుతూ మహాభారత సన్ని విషయాలను ఉటంకిస్తూ న్యాయం గెలుస్తుంది. ధర్మం నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ డా మాలవి, వైస్ ప్రిన్సిపల్ డా భూమయ్య, డా మధుసూదన్ రెడ్డి, డా ప్రవీణ, డా కర్ణాకర్ రెడ్డి, డా రవికుమార్, ఎల్ఎల్బి ,ఎల్ఎల్ఎం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ రైల్వే స్టేషన్ కోసం మంత్రికి అఖిలపక్ష నాయకుల వినతి పత్రం



**ఊట్కూర్ సూర్యన్యూస్:** ఊట్కూర్‌లో రైల్వేస్టేషన్ సాధనకై అఖిలపక్ష నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు, మత్స్యశాఖ, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ సాధన సమితి అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, విగ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఊట్కూర్ రైల్వే స్టేషన్ ఏర్పాటుతో మండలంలోని గ్రామాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని పది గ్రామాలకు రవాణా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు జీవనోపాధికై వెళ్లి స్థిరపడ్డారని, రైల్వే స్టేషన్ ఏర్పాటుతో ఆ ప్రాంతాల అభివృద్ధికి దోహదం అవుతుందని వివరించారు. గతంలో విడుదలైన డీ.పి.ఆర్‌లో ఊట్కూర్ స్టేషన్ పేరు ఉండగా, తాజా డీ.పి.ఆర్‌లో హాల్ట్‌గా మాత్రమే పేర్కొనడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ సాధనకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు సమిష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే నూతనంగా ఏర్పాటు చేస్తున్న వికారాబాద్%-%కృష్ణ రైల్వే లైన్ ఊట్కూర్ గ్రామం మీదుగా వెళు తుందని పేర్కొన్నారు. గత డీ.పి.ఆర్‌లో ఊట్కూర్ రైల్వే స్టేషన్ పేరు ఉండగా, ప్రస్తుత డీ.పి.ఆర్‌లో హాల్ట్‌గా మాత్రమే చూపించడం స్థానిక ప్రజలలో ఆగ్రహాన్ని రేకెత్తించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రాన్ని గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు అందజేశారు. సమావేశంలో ఉపాధ్యక్షులు వెంకటరామారెడ్డి, సూర్యప్రకాశ్ రెడ్డి, ఎం. గోపాల్ రెడ్డి, దొబ్బలి హనుమంతు, డాక్టర్ రఘు, కోశాధికారి గరిడీ లక్ష్మారెడ్డి, అఖిలపక్ష నాయకులు కొక్కు లింగం, కురువ వెంకటేష్, మల్లేపల్లి అశోక్, సందాపురం రవి తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా బస్తాకు పది రూపాయలు ఇవ్వాలి

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వీ. కురుమూర్తి



**పాలమూరు సూర్యన్యూస్:** అన్లోడింగ్‌దాన హమాలీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా బస్తాకు పది రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.కురుమూర్తి అన్నారు. సోమవారం భూత్పూర్ మండలంలోని ప్రీమియం ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న అన్ లోడింగ్ దాన హమాలి కార్మికుల సమస్యలపై జడ్చర్ల లోని ప్రీమియం కంపెనీ కార్యాలయం జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన హమాలీ కార్మికులకు కనీస వసతులు కల్పించాలని, అల్పాహారం, పనిని బట్టి మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని, జీవిత భీమా, ఈఎస్ఐ, పిఎఫ్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు హక్కులు, కార్మిక సంక్షేమం కోసం సిఐటియు పనిచేస్తుందని, కార్మిక సమస్యలను విస్మరిస్తే ఆందోళన చేస్తామని గుర్తు చేశారు. కంపెనీ మేనేజర్ స్పందిస్తూ వినతి పత్రం అంశాలను కంపెనీ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు.దాన హమాలి సంఘం అధ్యక్షులు అంజలి శ్రీనివాసులు,సహాయ కార్యదర్శి భాస్కర్ రెడ్డి,కోశాధికారి బాలయ్య, బాల్ రెడ్డి,రామిరెడ్డి, శివయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు

### - జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా అన్నారు. సోమవారం జాజాపూర్ రైతు వేదికలో జిల్లా కో-ఆపరేటివ్ సింగిల్ విండో చైర్మన్ సెక్రెటరీ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ అధికారి ప్రసాద్ డి ఏ ఓ జాన్ సుధాకర్ అర్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు. ప్రతి మండలంలో పిఎసిఎస్ 100 ఎకరాలయం సాగు చేసి ప్రణాళిక చేసి సాధించాలని తెలిపారు ఆయిల్ ఫామ్ సాగు లాభాల గురించి సాయిబాబా మాట్లాడారు. 30 సంవత్సరాలు లక్ష్యాన్నికర ఆదాయం వచే పంట అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యాన కో-ఆపరేటివ్ వెటర్నరీ శాఖ అధికారులు రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి ప్రజల అనూహ్య స్పందన : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం నిర్వహించిన "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. మొత్తం 17 మంది ప్రజలు ఫోన్ల ద్వారా ఎస్పీ గారిని నేరుగా సంప్రదించి, వివిధ సమస్యలు, ఫిర్యాదులు, సలహాలు, సూచనలు అందించారు. వచ్చిన కాల్స్ లో ఎక్కువగా భూ తగాదాలకు సంబంధించినవి కాగా మరియు ట్రాఫిక్ సమస్యలు, రాత్రిపూట పెట్రోలింగ్ పెంచాలని, గంజాయి పై ఉక్కు పాదం మోపాలని, ఆరుబయట మద్యం సేవించటం ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని అట్టి ఫిర్యాదులను ఎస్పీ గారు విని వాటినీ చట్ట ప్రకారం తప్పకుండా పరిష్కరిస్తామని వెంటనే సంబంధిత అధికారులకు స్వయంగా తెలియచేసి, అట్టి సమస్యలను సంబంధిత అధికారులు దర్యాప్తు చేస్తూ వాటిని పరిష్కరిస్తూ ఎస్పీ కార్యాలయానికి రిపోర్టు పంపాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే, కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజలకు పోలీస్ వ్యవస్థకు మరింత చేరువ అవ్వడానికి అవకాశం కలుగుతోందని, ప్రజల నమ్మకం పెరుగుతోందని ఎస్పీ గారు తెలిపారు. జిల్లా ప్రజలు ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించవచ్చని, పారదర్శకంగా పని చేయడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.

## రోడ్డుపై ప్రయాణం అంటే నరకమే

- వర్షం పడిందంటే చెరువు తలపించేలా రోడ్డు
- గుంతల రోడ్డు..ఆదమరిస్తే కైలాసం
- ఇబ్బంది పడుతున్న గ్రామాల ప్రజలు వాహనదారులు
- రోడ్డు పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్న గ్రామాల ప్రజలు



**మదనాపురం సూర్య:** పగలు రాత్రి వేళల్లో ఈ రోడ్డులో ప్రయాణించడం సాహసమేనని, అడుక్కో గుంత గజానికి గొయ్యి ఈ రోడ్లు మరింత నరకంగా తయారైందని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం ఆజ్జకొల్లు,రామన్ పాడ్ గ్రామాలు మరియు రామన్ పాడ్ ప్రాజెక్టు,ఆత్మకూర్ మండలం వెళ్లే రోడ్లు అధ్వానంగా మరిందని కోరుతున్నారు.గుంతలమయంగా ఉన్న రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. పెద్దపెద్ద గుంతలు ఉండటంతో వాహనాలు చెడిపోతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.ఈ రహదారిపై ఒకటి,రెండు సార్లు వెళితే నడుము నొప్పులు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.కొంచెం అజాగ్రత్తగా ఉంటే చాలు కైలాసమే ప్రమాదానికి గురి కావాల్సిందే అంటున్నారు గ్రామాల ప్రజలు.ప్రభుత్వాలు మారిన గ్రామాల రూపురేఖలు 70 సంవత్సరాలుగా అభివృద్ధి చెందడం లేదని గ్రామాల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.ఈ నియోజకవర్గం నాయకులు, సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను తక్షణమే నూతన రోడ్డు వేసి బాగు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రతీరోజు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి ఆఫీసులకు, నిత్యావసర సరుకుల కోసం,విద్యార్థులు స్కూల్, కళాశాలలకు,రైతులు ఎరువుల తెలుసుకోవడానికి వెళ్లాలంటే ఈ రోడ్డు మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అందువలన ఆందోళన చెందుతున్నారు. రోడ్డంతా గుంతలమయంగా ఉండటంతో అత్యవసర సమయాల్లో 108 వాహనం రావడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. మా బాధలు ఎవరికీ పట్టడం లేదని, ఇప్పటికైనా అధికారులు మరియు ప్రభుత్వం స్పందించి తక్షణమే రోడ్డు వేయాలని ప్రజల కోరుతున్నారు.

## విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విద్యుత్ సమస్యలు పరిష్కారం

### - విద్యుత్తు ఏడిఓ ఎం నవీన్ బాబు



**ఉండవెల్లి సూర్యన్యూస్:** వినియోగదారుల విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సమస్త ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు అల్లంపూర్ చౌరస్తా సబ్ డివిజన్ ఏడిఓ ఎం నవీన్ బాబు అన్నారు. సోమవారం అల్లంపూర్ చౌరస్తా లోని సబ్ డివిజన్ కార్యాలయంలో వినియోదారులతోటి అధికారుల తోటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే పరిష్కారం కోసం ఫిర్యాదు చేయాలని వారు కోరారు. నియోజవర్గంలోని వినేదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినిచేసుకోవాలని వారు కోరారు. బిల్లులు ఎక్కువగా లయన్ షిఫ్టింగ్ ట్రాన్స్ఫార్మర్ల సమస్యలు తదితరు వంటి వాటిపై ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. వాటిని పరిష్కరించేందుకు వీలైనంత త్వరలో చర్యలు తీసుకుంటామని వరా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మానవ పాడు శాంతినగర్ ఏఈ సుబ్బరాయుడు ఉండవెల్లి ఏఈ పరుశురాముడు. అల్లంపూర్ ఏఈ అఖిల్ ఎర్రవల్లి ఏఈ శేఖర్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు సూపర్వైజర్లు లైన్ మాన్ లు సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.

## 44వ జాతీయ రహదారి మీద రైతులు ధర్నా

- పత్తి కొనుగోలులో ఉన్న నిబంధనలను తొలగించాలని డిమాండ్
- రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వాలు



**ఉండవెల్లి సూర్య న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోలులో నిబంధనలను ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందుల కు గురి చేస్తున్నారని రైతులు ఆందోళన చేపట్టారు. సోమవారం 44వ జాతీయ రహదారి మీదుగా శ్రీ వరసిద్ధి వినాయక కాటన్ మిల్లు సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై రైతుల ధర్నా చేపట్టారు. పత్తి కొనుగోలు రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని నిబంధనలు తొలగించి పండించిన పత్తి పంటను నేరుగా కొనుగోలు చేయాలని వారు రైతులు డిమాండ్ చేశారు. ఎక్కడి వాహనాలు అక్కడ నిలుపుదల చేసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు నాలుగు కిలోమీటర్లు ఎక్కడ వాహనాలు అక్కడ నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడి అంతరాయము కలిగింది. మొన్నటి వరకు స్లాబ్ బుక్ చేసుకుంటే 12 క్వింటాళ్లు వరకు కొనుగోలుకు అనుమతి ఇచ్చారని. ప్రస్తుతం స్లాబ్ బుక్ చేసుకుంటే ఏడు క్వింటాలు మాత్రమే స్లాబ్ బుక్ అవుతుందని ఇది తీరని అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్పందించి మాచర్ల శాతాన్ని తొలగించి పండించిన పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. నడిగడ్డ ప్రాంతంలోని వివిధ గ్రామాల నుంచి పత్తి తీసుకొని వచ్చిన రైతులు ధర్నా చేపట్టారు. ట్రాఫిక్ జామ్ కావడంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిబాబు ఉండవెల్లి ఎస్ఐ శేఖర్ జోక్యం కలిగేసుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా సరి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్టోబర్ 31 నుంచి స్లాబ్ బుక్ చేస్తున్న రైతులవి 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేస్తున్నట్లు. మూడో తేదీ నాడు బుక్ చేస్తున్న స్లాబ్ మాత్రం 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తారని వెల్లడయింది.

## ఈనెల 15న జరగనున్న ప్రత్యేకలోక్ అదాలత్‌కు న్యాయవాదులు సకరించాలి : బోయ శ్రీనివాసులు



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు.సోమవారం న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 15న ప్రత్యేక లోక్అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుననీ న్యాయవాదులకు ఈ సందర్బంగా తెలిపారు. పెండింగ్లో ఉన్న క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, ఎన్ ఐ యాక్ట్ కేసులు, మ్యాట్రిమోనియల్ వివాదాలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, సివిల్ కేసులు మరియు బ్యాంక్ రికవరీ సూట్లకు సంబంధించి కేసులను రాజ మార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడమని ఈ సందర్భంగా న్యాయమూర్తులకు, న్యాయవాదులు, అధికారులకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌ను కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు న్యాయవాదులు తీసుకోవాలన్నారు. 15న ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి,సెక్రటరీ డిఎల్ఎస్ఎ వింధ్య నాయక్, శ్రీ బి. మనోజ్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, నారాయణపేట బార్ అసోసికేషన్ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## శేషాబ్ గుట్ట పాఠశాల విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు



**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని షా షాబ్ గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫోక్సో చట్టం, విద్యా హక్కు,చైల్డ్ లేబర్ చట్టాలతోపాటు న్యాయ సేవ కార్యక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలబాలికలకు చదువు తప్పనిసరి అని,శ్రద్ధగా చదువుకోవాలని, కుల, మతభేదాలు లేకుండా మెలగాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా వినాలని, తల్లిదండ్రులు బాలలను చదవమని ప్రోత్సహించాలని కోరారు. న్యాయపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవా అధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు. కార్ర్యమంలో పాఠశాల ప్రధానోపాధా ్యయులు సేవ్య, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థి విద్యార్థినులు ,పార లీగల్ వాలంటీర్లు రవి కుమార్, శివన్న పాల్గొన్నారు.

## ఆర్చరీ పోటీల్లో జిల్లాకు పతకాలపంట



**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** ఎస్‌జిఎఫ్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ ఆర్చరీ పోటీలు నవంబర్ 1 నుండి నిన్నటి వరకు మహబూబాబాద్ లో జరిగినటువంటి రాష్ట్ర స్థాయి ఆర్చరీ టోర్నమెంట్ కం సెలక్షన్స్ క్రీడల్లో భాగంగా మహబూబ్నగర్ జిల్లా విద్యార్థులు నాలుగు పథకాలు సాధించారని జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ డా శారద బాయి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బాలికల విభాగంలో సమీక్ష గోల్డ్ మరియూ బ్రాంజ్ మెడల్, శర్వాణి సిల్వర్ మెడల్, బాలురు విభాగంలో మణిశ్వర్ గోల్డ్ మెడల్,రుద్విక్ బ్రాంజ్ మెడల్ గెలుపొందారు.

## ముంపు రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

### - ప్రజావాణిలో వినతిపత్రం అందించిన రైతులు



**సూర్య వనపర్తి ప్రతినిధి:** ఘణపురం మండల కేంద్రంలోని ఘనపసముద్రం రిజర్వాయర్ ముంపు రైతులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.గణప సముద్రం రిజర్వాయర్ ముంపునకు గురవుతున్న భూముల రైతులు జూన్, జూలై నెలలో అవార్డు కాఫీలపై సంతకం చేయడం జరిగిందన్నారు.నేటి వరకు ఏ ఒక్క రైతుకు కూడా బ్యాంకులో వారి ఖాతాలో డబ్బులు జమ కాలేదన్నారు.సంతకం చేసిన వారం రోజులలో డబ్బులు మీ ఖాతాలలో జమ అవుతాయని చెప్పి సంతకం చేయించుకోవడం జరిగిందని,కానీ నేటి వరకు రైతులకు ప్రభుత్వం నుండి ఒక్క రైతుకు కూడా ఖాతాలో డబ్బులు జమ కాలేదన్నారు.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య , మాజీ జెడ్పీటిసి సామ్యానాయక్, నల్లమద్ది రవీందర్ రెడ్డి, నల్లమద్ది నరసింహారెడ్డి, బండారి శేషయ్య, ధోరెటి మల్లేష్, బద్గని చెన్నయ్య, బెస్త గోపాల్, కటిక శ్రీనివాసులు, గగ్గలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆగారం గణేష్ , కోరమోని వెంకటస్వామి, మేతరి బాలస్వామి పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే లో 11 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ జానకి



**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డేలో 11 ఫిర్యాదులను ఎస్పీడీ జానకి స్వయంగా స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును పరిశీలిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యలకు తక్షణ న్యాయం జరిగే విధంగా ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా పరిగణనలోకి తీసుకుంటున్నామని తెలిపారు.

## ఘనంగా శివ మార్కండేయ దేవాలయ ఆరవ వార్షికోత్సవం

### - పూజలు చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** పట్టణంలోని పద్మావతి కాలనీ అయ్యప్ప కొండపై కొలువైన శివ మార్కండేయ స్వామి దేవాలయంలో ఆరవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రాల మధ్య ఎమ్మెల్యేకి వేద ఆశీర్వాదం అందించడంతో పాటు తీర్థప్రసాదాలు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ శివ మార్కండేయ స్వామి ఆశీస్సులు మహబూబ్‌నగర్ ప్రజలందరి పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శాంతి, ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతిఒక్కరికీ స్వామివారి అనుగ్రహం కలగాలి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, దేవాలయ కమిటీ సభ్యులు పల్లాటి బాలరాజ్, దాసు వెంకటేష్,వెంకటేష్ , సుకుమార్, పద్మనాభుడు, బిజ్జా శంకర్, పల్నాటి బుచ్చన్న, బి.నాగరాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలలో ఆగిపోయిన ట్రాక్టర్లను పట్టించుకోనే నాథుడే లేడు

### - గ్రామాలలో అధికారులు పట్టించుకోరా

### - దుర్వాసనాతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు



**పెబ్బేరు సూర్యన్యూస్:** మండలపరిధిలోని కొత్త సూగూర్ గ్రామంలో గతనెల రోజులుగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు డ్రైవర్ లేకపోవడంతో గ్రామంలో వీధుల్లో, రోడ్ల వెంబడి, ఇండ్ల వద్ద చెత్త పేరుకుపోతుందని గ్రామస్తులు వాపోతున్నారు. కొందరు చెత్తనురోడ్ల సమీపంలో పడేస్తుండడంతో దుర్వాసనతో ఇబ్బందులు పడుతు న్నామంటున్నారు. గ్రామసెక్రెటరీకి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త తీసుకెళ్లే ట్రాక్టర్ రాకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోయి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.



దీంతో తమకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా గ్రామ సెక్రెటరీ, గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ట్రాక్టర్ కు డ్రైవర్ ను ఏర్పాటు చేసి చెత్తను సేకరించి ఇబ్బందులు తీర్చాలని కొత్త సూగూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

## పీయూ అధ్యాపకుడు రామ్మోహన్‌కు డాక్టరేట్ : ఉపకులపతి ఆచార్య జి. ఎన్. శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో దశాబ్ద కాలానికి పైగా ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న కురువ రామ్మోహన్ ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పట్టా పొందారని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. విజయలక్ష్మి (చాకలి ఐలమ్మ ఉమెన్స్ యూనివర్సిటీ) పర్యవేక్షణలో సింతేసిస్ అండ్ క్యారెక్టరిజషన్ అఫ్ ఐరన్ బేస్డ్ పేరోవస్కిట్స్ అండ్ దేర్ అప్లికేషన్స్ అంశంపై పరిశోధన పూర్తి చేసి పై హెచ్డీ వైవా-వోస్ విజయవంతంగా పూర్తి చేశారు. రామ్మోహన్ స్వస్థలం అల్లంపూర్ నియోజకవర్గం, వడ్డేపల్లి మండలం కోవలదిన్నె గ్రామం. తల్లిదండ్రులు గోవిందమ్మ ,మద్దిలేటి, వ్యవసాయదారులు. విద్యా ప్రస్థానం 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు జడ్ పి హెచ్ ఎస్ కోయిలదిన్నె, 6వ తరగతి నుండి 10 వరకు రవీంద్ర హై స్కూల్, శాంతినగర్ ఇంటర్మీడియెట్ స్కాలర్స్ జూనియర్ కాలేజీ, వనపర్తి బి ఎస్సీ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఫర్ మెన్, వనపర్తి ఎం ఎస్సీ కెమిస్ట్రీ ఎస్ కె యూనివర్సిటీ నుండి పూర్తి చేశారు. డా. రామ్మోహన్ గతంలో వార్డెన్, విభాగాధిపతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా విశేష సేవలు అందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఉపకులపతి ఆచార్య జి. ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు సమాజానికి ఉపయోగపడాలి. ఐరన్ ఆధారిత పెరోవ్‌స్కైట్ పదార్థాల తయారీ వాతావరణ కాలుష్య నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు ,అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర కిరణ్ ,అధ్యాపకులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ సిద్దరామ గౌడ్, డాక్టర్ శ్రీనివాసులు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారుల ఎంపికలు

**మహబూబ్‌నగర్ క్రీడలు సూర్యన్యూస్:** ఎస్‌జిఎఫ్ మహబూబ్నగర్ జిల్లా అథ్లెటిక్స్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ ఈనెల 6న, అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ 7న డిఎస్ఏ స్టేడియం గ్రౌండ్స్ మహబూబ్నగర్‌లో నిర్వహిస్తామని జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ డాఆర్‌శారదా భాయి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు స్కూల్ ఒరిజినల్ బోనఫైడ్ , ఆధార్ కార్డు, జిరాక్స్‌తో ఉదయము ఎనిమిది గంటలకు రిపోర్టు చేయాలన్నారు. ప్రతి పాఠశాల నుంచి అండర్ 14 విభాగంలో 5 మంది బాలికలు 5 మంది బాలురు ,అండర్ 17 విభాగంలో 6 మంది బాలికలు 6 మంది బాలురు పాల్గొనాలని తెలిపారు. ఒక విద్యార్థి ఒకే ఈవెంట్లో మాత్రమే పాల్గొనాలని తెలిపారు.

## 69వ యస్జిఎఫ్ కరాటే పోటీల్లో రాణించిన బల్మూర్ హైస్కూల్ విద్యార్థి



**లింగాల(బల్మూర్)సూర్యన్యూస్:** మండల కేంద్రమైన బల్మూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి 69వ యస్జిఎఫ్ జిల్లా స్థాయి కరాటే పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుచుతూ ఉమ్మడిజిల్లా పోటీలకు కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం బల్మూర్ హై స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో కరాటే లో రాణించిన విశ్వతేజ ను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి 69వ యస్జిఎఫ్ కరాటే పోటీల్లో అండర్-14 విభాగం 35 కేటగిరిలో బల్మూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి విశ్వతేజ తమ ప్రావీణ్యాన్ని కనబరుచుతూ ద్వితీయ స్థానం నిలిచి ప్రశంస పత్రాన్ని పొంది ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపికయ్యడు. బల్మూర్ లో ముకేశ్ కరాటే అకాడమీ ద్వారా విద్యార్థు లలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ఆత్మ రక్షణ క్రీడగా ప్రసిద్ధి చెందిన కరాటే లో శిక్షణ ఇస్తూ మెలుకువలు నేర్పిస్తున్న బ్లాక్ మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో తమ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబర్చి ఈ ప్రాంతానికి గర్వకారంగా నిలిచిన విశ్వతేజకు ప్రధానోపాధ్యాయురాలు నరేందర్ రెడ్డి ప్రత్యేక బహుమతి అందజేసి ప్రశంసించారు. ఆత్మస్థైర్యాన్ని కలిగించే కరాటే విద్యను అందరికీ చేరువ చేయాలనే సంకల్పంతో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి కోచింగ్ ఇస్తున్న ముఖేష్ మాస్టర్ ను అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు, కరాటే రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విశ్వతేజ భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి ఉన్నత శిఖరాలకు చెరుకోవాలని పీడి పాండు, బ్లాక్ బెల్ట్ డాన్-2 మాస్టర్,కోచ్ ముఖేష్ ఆకాంక్షించారు.

## బిసి రిజర్వేషన్ పై తాసిల్దార్‌కు వినతి



**తెలకపల్లి సూర్యన్యూస్:** బీసీ 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ జాకీర్ అలీకి వినతి పత్రం అందజేశారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, కార్యక్రమంలో బీసీ విద్యార్థి జిల్లా సంఘం కురుమూర్తి, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, అర్జున్, కుమార్ ఆచారి, కొండల్, ఎండి నిస్సార్, నన్నోజీ,శంకర్, శివ, శ్రీరాములు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బాటలకు అడ్డొచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



**కోయిలకొండ :** మండలంలోని కేశవాపూర్ గల వ్యవసాయ భూములకు వెళ్లే మార్గంలో ఉన్న బాట పై రాళ్లు వేసి బంద్ చేయడం సమంజసం కాదని గ్రామ రైతులు పెద్దలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రజావాణి సందర్భంగా తాసిల్దార్ రాజా గణేష్. ఎంపీడీవో ధనంజయ గౌడ్. ఎస్సై తిరుపాజి లకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో వ్యవసాయ పొలాలకు వెళ్లే మార్గంలో రోడ్డుని వేసుకోవడం జరిగిందని ఇప్పుడు గ్రామానికి చెందిన కొందరు రాళ్లు వేయడం సమంజసం కాదన్నారు. కావున వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల మొగులయ్య. శంకర్. రమేష్. దేవ్ రామ్ నాయక్. శ్రీశైలం దాదాపు 250 మంది రైతులు పాల్గొన్నారు.

## లా కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు చేపట్టండి- ఎన్ఎస్‌యుఐ డిమాండ్



**మహబూబ్‌నగర్ పియూ సూర్య న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ లా కాలేజ్‌లో 42 ఖాళీ లా సీట్లకు సంబంధించిన స్పాట్ అడ్మిషన్స్ ఇంకా విడుదల కాలేదు. దీనికి ప్రతిగా, మహబూబ్‌నగర్ ఎన్ఎస్ యూఐ నాయకత్వంలో మహ్మద్ అమీర్ సోహైల్, మహబూబ్‌నగర్ ఎన్ఎస్‌యూఐ, మరియు ప్రుధ్వినా థ్ రెడ్డి (టీమ్ రేవంత్) నేతృత్వంలో పాలమూరు యూనివర్సిటీ లా క్యాంపస్‌లో సోమవారం ధర్నా నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ బృందం వైస్ ఛాన్సలర్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.కౌన్సెలింగ్ కన్వీనర్ తో చర్చించి మిగిలిన లా సీట్లకు సంబంధించిన స్పాట్ అడ్మిషన్ ప్రక్రియను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఇమాద్ బైగ్, సీనూ, విశాల్, అరఫాత్, జహీర్, సంతోష్ పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.

## అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి



**గండీడ్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి వెలుబడుతున్న అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని బీఈడీ కళాశాలకు, డైట్ కళాశాలకు మరియు మెడికల్ గ్రౌండ్స్ పేరుతో జిల్లా వ్యాప్తంగా అక్రమ డిప్యూటేషన్ లో బదిలీలకు పాల్పడం సరైన చర్య కాదని గతంలో బీఈడీ మరియు డైట్ కళాశాలలకు కొంతమంది టీచర్లకు డిప్యూటేషన్లు ఇచ్చారు మౌఖిక ఆదేశాలతో మరికొంతమంది డిప్యూటేషన్లలో పనిచేస్తున్నారు వర్క్ అడ్జస్ట్మెంట్ లో కూడా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కాకుండా ఉపాధ్యాయుల స్వార్థం కోసం వారికి అనుకూలమైన స్థలాలకు వర్క్ అడ్జస్ట్మెంట్ చేశారు. మానవత హృదయంతో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న టీచర్లకు మేలు చేయాల్సింది పోయి ఆ ముసుగులో అక్రమార్కులకు డిప్యూటేషన్ బదిలీలను ఇస్తున్నారని అటువంటి వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో అక్రమ చర్యలపై ఆందోళన చేపడుతామని టి ఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల శాఖ అధ్యక్షులు గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, సీనియర్ నాయకులు రవిబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

### - ప్రభుతం వెంటనే పీఆర్సీని ప్రకటించాలి

### - టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి



**కోస్గి సూర్య న్యూస్:** రిటైర్మెంట్ పొందిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సోమవారంకోస్గిపట్టణంలో జరిగిన ఆత్మలింగం తీర్థ పదవీ విరమణ సన్మానం సభలో ముఖ్య అతిథిగా ఆత్మలింగం తీర్థ పదవీవిరమణ కార్యక్రమానికివిచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆత్మలింగం తీర్థ 30 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిని అంకితభావంతో, పట్టుదలతో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది గత నెలలో పదవి విరమణ పొందారు. తన సర్వీసులో ఎంతోమంది విద్యార్థులను క్రమశిక్షణ, విలువలు గల విద్యార్థులను తయారుచేసి ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాడారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని 51% ఫిట్మెంట్‌తో పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను త్వరలో క్లియర్ చేయాలని మాట్లాడారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్టు నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అదేవిధంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ కార్పొరేట్ హాస్పిటల్ లో అమలు అయ్యేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్ కిష్టయ్య, నారాయణపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శివ రాములు, ఏ వెంకటస్వామి, ఉపాధ్యక్షులు కే బాలాజీ, మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యాదర్శి ఎన్.వెంకటేష్, కోస్గి మండల సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ గౌడ్,కోస్గి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లయ్య, భీమప్ప గుండు మాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయప్ప, నరసింహులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద,మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిప్యూటీ ఎంఆర్వోకు వినతి



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం సోమవారం మహబూబ్నగర్ డిప్యూటీ తాసిల్దార్ దేవేందర్ కు బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లు 9వ షెడ్యూల్లో చేర్చే కార్యక్రమంలో వారికి వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ బెక్కం జనార్ధన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ 3 మరియు నాలుగు ద్వారా మార్చ్ 2025 లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ ఆమోదించింది .ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలు కేంద్రం వద్ద తొమ్మిదవ షెడ్యూల్ చేర్చడానికి పెండింగ్ లో ఉన్నాయి .రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదో షెడ్యూల్లో అమలు చేయాలని దానికోసం మహబూబ్నగర్ తాసిల్దార్ కార్యాలయంలో ఈ వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్లు కొరముని వెంకటయ్య, మున్నూరు రాజు , ఎన్ ప్రభాకర్, రమేష్ గౌడ్ ,సాయిలు యాదవ్ ,పాలకొండ సురేందర్, సారంగి లక్ష్మీకాంత్ ,పటేల్ వెంకటేష్ ,కిన్నెర, శేఖర్ ,రాజు పాల్గొన్నారు.

## పులికల్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంపీడీవో భాస్కర్





**ఐజ సూర్య న్యూస్ :** ఐజ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) భాస్కర్ సోమవారం పులికల్ గ్రామంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా, గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఎంపీడీవో భాస్కర్ ముందుగా వంటగది పరిశుభ్రతను పరిశీలించారు. ఆ తర్వాత విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు.పరిశీలన అనంతరం, పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు రాలు ఉషారాణిని అభినందించారు.పాఠశాల పరిశీలన అనంతరం ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడున్న అధికారులతో సమావేశమై గ్రామ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా మెరుగుదలపై దృష్టి సారించాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని ఆదేశించారు. చివరగా, ఎంపీడీవో భాస్కర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. గృహ నిర్మాణాల నాణ్యత ప్రమాణాలను పాటించాలని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## శ్రీకురుమూర్తి స్వామి మొదటి హుండీ లెక్కింపు

### - రూ.28 లక్షల 70 వేల 536 రూపాయల ఆదాయం



**చిన్న చింతకుంట సూర్యన్యూస్:** శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ కురుమూర్తి స్వామి మొదటి హుండిని లెక్కించారు బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి తెలంగాణ ప్రాంత జిల్లాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్న అనంతరం కానుకల రూపేనా స్వామివారి హుండీలో సమర్పించిన కానుకలను దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఈవో మదనేశ్వర్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్ సమక్షంలో హుండీని లెక్కించారు. రూ. 28 లక్షల 70 వేల 536 రూపాయలు ఆదాయము సమకూరినట్లు వారు తెలిపారు గత సం. 2024 లో మొదటి హుండి లెక్కించగా 25 లక్షల 54 వేల ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు ప్రస్తుతము ఈ సంవత్సరము రూ .2 లక్షల పైగా అధికంగా హుండీ ఆదాయము రావడం జరిగిందని వారు తెలిపారు తుఫాన్ వర్షాల కారణంగా భక్తులు తగ్గడంతో హుండీ ఆదాయం తగ్గినట్లు వారు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భారతమ్మ రాములు, గోపాల్ ఉంద్యాల శేఖర్ నాగరాజు కమలాకర్ భాస్కరాచారి బాదం వెంకటేశ్వర్లు బాదం వెంకటేశ్వర్లు చక్రవర్ధన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లి ప్రభాకర్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు వెంకటయ్య భక్తులు కురుమూర్తి వెంకటేశ్వర రెడ్డి ఆలయ అర్చకులు సత్యనారాయణ అనంత విజయ్ లక్ష్మీ నరసింహ సేవా సమితి మహిళలు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ విజయవంతం చేయాలి

### జిల్లా అధ్యక్షుడు భరత్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్



**సూర్య వనపర్తి ప్రతినిధి:** వనపర్తి జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ సమావేశము సోమవారం వనపర్తి పాలిటెక్నికల్ కాలేజీ ఆవరణలో జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నవంబర్ 9 వ తారీఖున ఆదివారం ఉదయం 10 గంటలకు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సభ నిర్వహించనున్నారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండంలు హాజరవుతున్నారు.ఇందులో ముఖ్యమైన డిమాండు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్ ఏర్పాటు,సమాన పనికి సమాన వేతన%శీ%,అవుట్సోర్సింగ్ ఏజెన్సీని రద్దు చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం తదితర డిమాండ్లపై ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు.కనుక వనపర్తి జిల్లాలోని ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్యతను,బలాన్ని కనపర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ మాట తప్పిందంటూ రగిలిన రైతులు

### విజయ కాటన్ మిల్ ఎదుట రాస్తారోకో





**ఊట్కూర్ సూర్యన్యూస్:** ఊట్కూర్ మండల పరిధిలోని తిప్రాస్‌పల్లి గ్రామ సమీపంలో ఉన్న విజయ కాటన్ మిల్ ఎదుట సోమవారం రైతులు ధర్నాకు దిగారు. నారాయణపేట%-%మక్తల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తూ, సీసీఐ అధికారుల నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం సీసీఐ అధికారులు ముందుగా ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మాత్రం ఎకరాకు 7 క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామంటూ వెనక్కు తగ్గడంతో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు వడ్ల గంగాధర్ చారి రైతులకు సంఘీభావం తెలియజేశారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్లు బుక్ చేసుకుని పత్తి తీసుకురాగానే పరిమితి విధించడం రైతులపై అన్యాయం అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఊట్కూర్ ఎస్.ఐ రమేష్ సంఘటనా స్థలానికి చేరుకొని రైతులను సముదాయించారు. అనంతరం జిల్లా మార్కెట్ కార్యదర్శి భారతి, ఏవో గణేష్ రెడ్డి మిల్లుకు చేరుకుని రైతుల సమస్యలు విన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడిన అనంతరం ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ధర్నాను విరమించారు.

## భారత మహిళా జట్టు విజయం సందర్భంగా ఊట్కూర్‌లో

### స్వీట్లు పంచుకున్న పంచాయతీ సిబ్బంది



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచకప్ విజయం సాధించిన సందర్భంగా ఊట్కూర్ మండల కేంద్రంలో ఆనందం వెల్లివిరిసింది. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు సిబ్బందికి స్వీట్లు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు. మహిళా జట్టు ఆడతీరిన తీరుకు ప్రశంసలు కురిపించిన ఆయన, ఇది దేశ గౌరవాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లిన చారిత్రాత్మక ఘట్టం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది కూడా సంబరాల్లో పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికలు అనైతికము



**గోపాలపేట సూర్య :** టిఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరికలు అనైతికమని ఏదుల మండల నాయకులు టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ రమేష్ బాజీ ఉపసర్పంచ్ సునీల్ శేషయ్య కృపాకర్ రెడ్డి అబ్దుల్ మహమ్మద్ స్వామీలు తెలిపారు బిజెపిలో చేరిన నాయకులు టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వారు కాదని వారు తెలిపారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

### - 12 కిలోల గంజాయి స్వాధీనం : జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్




**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా పోలీస్ ప్రత్యేక చర్యలో భాగంగా, గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, 12.4 కిలోల గంజాయి, రూ.10,000 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 2 మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకుని 10 మంది నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితుల వివరాలు వెల్లడించారు. కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 2న మధ్యాహ్నం 3 గంటల సమయంలో కృష్ణ మండలంలోని కున్సి గ్రామ శివారులో ఎస్ఐ నవీద్, కృష్ణ పోలీసులు వాహనల తనిఖీల చేస్తుండగా ఈ తనిఖీల్లో రెండు బైకులపై ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా విచారించారని తెలిపారు, వారి వద్ద సంచిలో గంజాయిని అక్రమంగా నారాయణపేట జిల్లాకు రవాణా చేస్తున్నట్లు తెలిసిందని వారిని విచారంగా కొంత సమాచారం మేరకు వెంటనే పోలీసు బృందం కృష్ణ రైల్వే స్టేషన్ వద్ద మరో ఐదుగురు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.విచారణలో నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలోని సోలాపూర్ , కర్ణాటక రాష్ట్రంలోని యాదగిర్ జిల్లాల నుండి గంజాయిని రవాణా చేసి తెలంగాణ రాష్ట్రంలో చిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్నట్లు అంగీకరించారనీ తెలిపారు. తదుపరి విచారణలో, నిందితులంతా గత రెండు సంవత్సరాలుగా అంతర్ రాష్ట్ర ముఠాగా ఏర్పడి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తేలిందనీ అన్నారు. నిందితుల్లో ఒకరైన సుఫియాన్ షాకు నారాయణ పేటలో గతంలో నమోదైన కేసులో ప్రమేయం ఉన్నట్లు తెలిసిందని అట్టి నిందితులను విచారించగా వారి వద్ద నుండి 12.4 కిలోల గంజాయి, 2 మోటార్‌సైకిళ్లు, 10,000 వేల రూపాయల నగదు,10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.నిందితులందరినీ న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.నిందితుల్లో నారాయణపేట వాసులు సయ్యద్ అజార్ అలీ, మొహమ్మద్ సుఫియాన్ షా,కనిగిరి విశాల్, కర్ణాటక యాదగిరికి చెందిన ఉమేష్ ,సోనియా,లల్లన్, సమీర్ సయ్యద్,మహారాష్ట్ర షోలాపూర్ కు చెందిన తుకారాం, సమీర్ , అక్షయ్ ఉన్నారని వివరించారు. “గంజాయి స్మగ్లింగ్, రవాణా, విక్రయం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొన్న అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాంమని ఎస్పీ హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ పై జీరో టాలరేన్స్ విధానాన్ని అమలు చేస్తుందని గంజాయి సాగు, రవాణా, విక్రయంవంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.యువత భవిష్యత్తు చెడగొట్టే మాదకద్రవ్యాల నుండి సమాజాన్ని రక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యతని ప్రజలు కూడా ఇలాంటి చర్యలను గమనిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సిఐ రామ్ లాల్, కృష్ణ నవీద్, టాస్క్ ఫోర్స్ పురుషోత్తం, టాస్క్ ఫోర్స్ పోలీసులు గోప్య నాయక్ , టి. రాఘవేంద్ర గౌడ్, ఎం. రామస్వామి, ఎన్. అశోక్ కుమార్, శ్రీకాంత్ లను ఎస్పీ గారు అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ విజేతగా నిలిచిన పోలీస్ టీం




**గద్వాల సూర్య న్యూస్ :** అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ మరియు ప్రెస్ టీమ్ ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. సోమవారం జిల్లాలోని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా కలెక్టర్ బి ఎం. సంతోష్, ఐ. ఏ. ఎస్ మరియు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపిఎస్ ప్రారంభించారు. జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీంల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. మొదటగా ఎస్పీ టాస్ వేయడం వేయగా టాస్ గెలిచిన జిల్లా ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ ఎంచుకున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 63 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు 8.5 ఓవర్లలో 64 పరుగులు చేయడం తో విజయం సాధించింది. అనంతరం విజేత, రన్నర్ జట్టులకు ట్రోఫీలను, జట్టు సబ్యులకు మెమెంటోలు, బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు మరియు మీడియా సమాజానికి రెండు ముఖ్యమైన వర్గాలు అని, మీడియా మరియు పోలీసులు సమాజంలో ఒకే లక్ష్యంతో పనిచేస్తారు అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ కె. శంకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రవి, గద్వాల్ సి ఐ శ్రీను, అలంపూర్ సి ఐ రవి బాబు, పి. సి. ఆర్ ఇన్స్పెక్టర్ సంపత్, ఆర్. ఐ వెంకట్, హరీఫ్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కార్మిక ఉద్యమాల బలోపేతం : టియుసిఐ రాష్ట్ర అధ్యక్షుడు కే.సూర్యం




**అమరచింత, సూర్య న్యూస్:** అంతర్జాతీయ కార్మిక ఉద్యమాలను బలోపేతం చేయడానికి ఈనెల 20 నుండి 24 వరకు మహారాష్ట్ర లోని పూనే పట్టణంలో అంతర్జాతీయ ఆటోమేటివ్ వర్కర్స్ కాన్ఫరెన్స్ జరుగుచున్నదని టి యు సి ఐ. రాష్ట్ర అధ్యక్షుడు కే. సూర్యం తెలిపారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక ఉద్యమాలను, పరస్పర అవగాహన పెంచుకోవడానికి అంతర్జాతీయ వేదికగా పూణె పట్టణంలో ఆటోమేటివ్ కార్మికుల తో పాటు సైనిక ఆటోమేటివ్ కార్మికుల సమస్యలపై జాతీయ అంతర్జాతీయ నాయకులు పాల్గొని సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ కార్మికుల సమస్యల కలబోత, ఆటోమేటివ్ కార్మికుల సమస్యలు, ఉద్యమాల సమ్మేళనం పరస్పరం సృజనాత్మకంగా కార్మికులను ఐక్యం చేయడానికి భవిష్యత్తు కార్యాచరణ ను రూపొందించడానికి ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతర్జాతీయంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కై ఉద్యమించుటకు వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ ఐక్యం చేయడానికి శ్రామిక ఏకతా మహాసంఘ్, టి యు సి ఐ జాతీయ కమిటీ ల ఆధ్వర్యంలో సంయుక్తంగా నాలుగు రోజులపాటు ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆటోమేటివ్, సైనిక ఆటోమేటివ్ కార్మికులందరూ ఈ సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ రాష్ట్ర నాయకులు సి. హనుమంతు, జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షులు సి. రాజు, జిల్లా నాయకులు కురుమన్న, ప్రేమ రత్నం, మసలమని లు పాల్గొన్నారు.

## ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**గోపాలపేట సూర్య :** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం కొనసాగిస్తున్నారు ఈ ప్రచారం సినిమా హీరో సుమన్ తో కలిసి ప్రచారం చేపట్టారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొంకి వెంకటేష్ మున్ననూరు గ్రామ అధ్యక్షులు ధీరమల్లు యాదవ్ ప్రచారంలో పాల్గొన్నారు వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి ఆదేశానుసారం ప్రచారంలో పాల్గొన్నారు తెలిపారు.

## డీఎస్పీకి తప్పిన పెను ప్రమాదం.



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలోని ఎస్ఎల్బిసి సందర్శన కోసం సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో పోలీస్ బందోబస్తు కోసం ఉమ్మడి జిల్లాలోని ప్రాంతాల నుంచి పోలీసు ఉన్నతాధికారులు వెళ్తున్నారు. ఈ క్రమంలో గద్వాల డిఎస్పి నరేంద్రరావు అచ్చంపేట మండలం అయినోలు గ్రామ శివారు వద్దకు చేరుకున్న డి.ఎస్.పి వాహనాన్ని బుడ్డ తండా వైపు నుంచి కూలీలతో వెళ తున్న ట్రాక్టర్ డీఎస్పీ వాహనాన్ని ఢీకొన్నది. ట్రాక్టర్ డ్రైవర్ 10 మీటర్ల దూరంలో కారు చెట్లపొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు డిఎస్పి తో పాటు డ్రైవర్ ఇద్దరే ఉన్నారు ఎవరికి గాయాలు కాలేదు ట్రాక్టర్ కారును ఢీ కొట్టడంతో కారు కొద్దిగా డ్యామేజ్ అయింది. ట్రాక్టర్ లో ఉన్న మహిళలకు స్వల్ప గాయాలు అయ్యాయని ప్రత్యక్షంగా చూసిన స్థానిక వ్యక్తులు తెలిపారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన మాదగోని వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఈ విషయాన్ని పంజుగుల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 3వేల రూపాయల నగదు తన అనుచరుల ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారమోని గణేష్, ఖాజా , ఇప్ప సాయిబాబు, పెద్దరాజు చంద్రయ్య, శ్రీను, సురేందర్, మేస్త్రి శ్రీను, పవన్ తదితరులు ఉన్నారు.

## పత్తిలోడు దేశం వల్ల తప్పిన ప్రమాదం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం పత్తి లోడుతో వెళ న్న డీసీఎం వ్యాను బోల్తా పడిన చోటు చేసుకుంది, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, మండలంలోని నడిగడ్డ గ్రామంలో రైతుల పత్తి నింపుకొని వచ్చిన డీసీఎం వ్యాను టైరు పంచర్ కావడంతో రోడ్డు పక్కన నిలిపి టైర్లు పనిచేయడం కోసం జాకీ ఏర్పాటు చేశారు, ఇటీవల కురిసిన వర్షాలకు నేల తడిసి బురద మయం కావడంతో జాకీ కిందికి దిగిపోయింది, ఈ క్రమంలో డీసీఎం పత్తి వ్యాను ఒరిగి కింద పడిపోయింది, కూలీలకు పెను ప్రమాదం తప్పింది, గగ్గలపల్లి పత్తి కొనుగోలు కేంద్రానికి వెళ్లాల్సిన డీసీఎం వ్యాను ప్రమాదానికి గురి కావడంతో బాధితులు ఆందోళనకు గురయ్యారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట సూర్య :** మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన బోడోల్లా పెంటమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు హనుమాన్లగడ్డ కాలనీకి చెందిన వెంగలాయపల్లి బాబు(26) విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి 5000 ఆర్థిక సహాయం కింద పంపించగా కాంగ్రెస్ నాయకులు పంపించగా ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గవర్నర్ అధ్యక్షులు శివన్న కొంకాలి కృష్ణయ్య శాంతయ్య రామాంజనేయులు ఏగారి గల్ల బాలస్వామి తెలుగు బాలయ్య కొంకాలి వెంకటేష్ రవి యాప చెట్టు సామేలు చిన్న సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ బోడోల్లా సాయి బాబా శివుడు తదితరులున్నారు.

## విద్యుత్ షాకు గురై యువకుడు

**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని హనుమాన్లగడ్డ కాలనీకి చెందిన వెంగలాయపల్లి బాబు (26) విద్యుత్ షా గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు మద్యానికి బానిసైన బాబు కుటుంబ సభ్యులను డబ్బులు అడగడంతో ఇవ్వకపోవడంతో మద్యం మత్తులో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ గురై మృతి చెందినట్లు తెలిపారు

## షేర్ కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన తపస్ బృందం



**మరికల్ సూర్య న్యూస్:** ఇటీవల తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి శతాధిక మాతృమూర్తి వెంకటమ్మ పరమపదించిన సందర్భంగా పూసలపాడు లో దశదిన కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, రాష్ట్ర నాయకులు గుంపు బాలరాజ్ శ్రీనివాస్ గౌడ్, నారాయణపేట పాలమూరు విభిన్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సునీల్ కుమార్ నరసింహా బాబు నాయుడు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు సురేష్ తదితరులు పూసలపాడు గ్రామం వారి వారి స్వగృహం కి వెళ్లి వెంకటమ్మకు నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రేవల్లి నాయకులు



**రేవల్లి సూర్య న్యూస్ :** జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నుండి తన అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని, రెండ్రోజులగా రేవల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జోరుగా ఇంటింటా తిరుగుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, హామీల అమలు గురించి వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కరపత్రాలను పంపిణీ చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు, సురేష్ గౌడ్, ఎక్కే వెంకటేష్, వేణుగోపాల్, లోడే శ్రీశైలం, దొడ్డి కేశవులు, పర్వతాలు తదితరులు ఉన్నారు.

## మదాసి కుర్వలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేయొద్దని ఫిర్యాదు




**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మదాసి కుర్వలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయరాదని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఊట్కూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘం ప్రతినిధులు అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రకటనలో వారు పేర్కొన్నదేమంటే మదాసి కుర్వలు గతంలో బీసీ కులంగా లబ్ధులు పొందారని, తెలంగాణలో మదాసి కుర్వ అనే ఎస్సీ జాతి లేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని వివరంగా విన్న అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఫిర్యాదును పరిశీలించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొక్కు శంకర్, కార్యదర్శి కొండన్ భరత్, ఉపాధ్యక్షుడు భక్కి తిమ్మప్ప, సంఘనేతలు కథలపొల్ల తిమ్మప్ప, యువ నాయకుడు నాగరాజ్ తల్వార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలకపల్లిలో ప్రధాన ఉపాధ్యాయుల సమావేశం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల కేంద్రం తెలకపల్లి లోని జెడ్పి ఉన్నత పాఠశాలలో సోమవారం యు డైస్ పై ప్రధానోపాధ్యాయుల స వ ా వ ే శ ం నిర్వహించారు, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యు డైస్ డిసి ఎఫ్ ఫార్మేట్ ద్వారా ఆన్లైన్లో సమాచారాన్ని నింపే అంశాలను వివరించారు, పాఠశాలల్లో ల్యాబ్, టాయిలెట్స్, కంప్యూటర్లు, కిచెన్ సెట్స్ తదితర కచ్చితమైన సమాచారాన్ని నింపాలని సూచించారు, తద్వారా ప్రభుత్వం సరైన ప్రణాళికలు ఏర్పాటు చేసేందుకు దోహద పడుతుందని తెలిపారు, కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శోభన్ బాబు, శివ ప్రసాద్, ఎం ఆర్ సి సి బంది పాల్గొన్నారు.

## ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ విజయం చారిత్రాత్మకం : వీసీ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ సియు న్యూస్ :** ఐసీసీ ఉమెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ 2025 లో ఫైనల్ మ్యాచ్ భారత్ వర్సెస్ సౌత్ ఆఫ్రికా మధ్య ఆదివారం జరిగిన ఉత్కంఠ పోరులో భారత్ ఉమెన్స్ క్రికెట్ టీం విజయం సాధించడం జరిగింది .ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ క్రీడా విభాగానికి చెందిన అధికారులు మరియు పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో భారత దేశ క్రికెట్ క్రీడాకారులనుద్దేశించి క్రీడాకారులు ప్రతి మ్యాచ్ లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథకాన్ని అందించారు .పాలమూరు యూనివర్సిటీ క్రీడాకారులు కూడా విజయాలను సాధించాలని కోరుతూ ఈ విజయంతో ప్రతి క్రీడలో ఉమెన్స్ క్రీడాకారులు కూడా మెరుగైన ప్రతిభ కనబర్చి అన్ని క్రీడల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు ,అకాడమిక్ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్ర కిరణ్ ,కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ కె ప్రవీణ ,కృష్ణ ,ఫార్మసి ప్రిన్సిపల్ రవికాంత్ ,పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డా. వై శ్రీనివాసులు మరియు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న కోయిలదిన్నె వాసి రామ్మోహన్




**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండలం కోయిలదిన్నె గ్రామానికి చెందిన కుర్వ రామ్మోహన్ వందేళ్ల చరిత్ర గలఅత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్స్టిట్యూట్ అయినటువంటి ఉస్మానియా యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి విజయలక్ష్మి చాకలి ఐలమ్మ ఉమెన్స్ యూనివర్సిటీ పర్యవేక్షణలో సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఐరన్ బేస్ట్ పెరోస్కైట్స్ అండ్ దేర్ అప్లికేషన్స్ అంశంపై కురువ రామ్మోహన్ తీసిస్ సమర్పించి పీహెచ్.డి వైవా-వోస్ పూర్తి చేశారు. డాక్టర్ రామ్మోహన్ ప్రస్తుతం పాలమూరు యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. డాక్టర్ రామ్మోహన్ వడ్డేపల్లి మండలము కోయిలదిన్నె గ్రామానికి చెందిన కురువ మద్దిలేటి, కురువ గోవిందమ్మ కుమారుడు, ఈయన ఫస్ట్ క్లాస్ టు ఫిఫ్త్ క్లాస్ వరకు జడ్పీహెచ్ఎస్ స్కూల్ కోయిల్దిన్నె, సిక్స్త్ క్లాస్ నుండి ఎస్ఎస్సి వరకు రవీంద్ర హై స్కూల్ శాంతినగర్ లో పూర్తి చేశారు, ఇంటర్మీడియట్ స్కాలర్స్ జూనియర్ కాలేజీ వనపర్తి, బీఎస్సీ ఎంపీసీ డిగ్రీ వనపర్తి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఫర్ మెన్, పీజీ కెమిస్ట్రీ ఎస్ కే యు లో పూర్తి చేశారు.

## కలెక్టర్ సారు పింఛన్ ఇప్పించండి. వృద్ధుడు బక్క వెంకటయ్య

### పింఛన్ కోసం వృద్ధుడి వేదన అన్ని పార్టీలు నాయకులు స్పందించాలని వేడుకోలు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని యాపట్ల గ్రామానికి చెందిన బక్క వెంకటయ్య (58) అనే వృద్ధుడు నాలుగు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ మాటలు రాని స్థితిలో జీవిస్తున్నాడు. జీవనాధారం లేక భార్య, ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడితో కష్టకాలం గడుపుతున్న వెంకటయ్య ప్రభుత్వం నుంచి వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.తన శారీరక పరిస్థితి కారణంగా ఎటువంటి పనీ చేయలేకపోతున్నానని, కనీస అవసరాలకూ డబ్బులు లేక తీవ్ర ఆవేదనలో ఉన్నానని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వృద్ధుడి దయనీయ పరిస్థితిని గ్రామ ప్రజలు గమనించి, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తక్షణమే స్పందించి పింఛన్ మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం వృద్ధులు, నిరుపేదల పక్షాన ఉన్నందున ఈ విషయంలో కలెక్టర్ మానవతా దృక్పథంతో స్పందించి పింఛన్ మంజూరు చేస్తారని మేము నమ్ముతున్నాము అని గ్రామస్తులు తెలిపారు. మండల అధికారులు, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు కూడా వెంటనే స్పందించాలని

## ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించండి:అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్



**సూర్య వనపర్తి ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదు లు, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ,ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణికి మొత్తం 38 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, పాల్గొన్నారు.

## ప్రజావాణి కి 48 ఫిర్యాదులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీలను అందజేశారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ప్రజల నుంచి అర్జీలను సేకరించి, వారి సమస్యలను సావధానంతో విన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. శాఖల వారీగా ఆయా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ 132 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో ఎక్కువగా ఇందిరమ్మ గృహాల మంజూరు కొరకు 60 దరఖాస్తులను అర్జీదారులు అందజేశారు. అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు కూడా వివిధ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యన్మన్ గండ్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్లలో గల దేవరగుట్ట పరిసర ప్రాంతాలలో పెద్దపులి సంచరిస్తుందని గ్రామస్తులంటున్న నేపథ్యంలో,గ్రామ ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు అంటున్నారు.సోమవారం అటవీ శాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు పులి సంచరిస్తున్న ఆనవాళ్లు ఏమీ లభించలేదని, అయినా రైతులు జాగ్రత్తగా ఉండాలని దేవరగుట్ట పరిసర ప్రాంతాలకు వెళ్లేవారు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని,పశుపోషకులు కూడా దేవరగుట్ట పరిసర ప్రాంతాలకు పశువుల మేతకై వెళ్లరాదని,పొలాల దగ్గర పశువులను కట్టేసే రైతులు ఫెన్సింగ్లు ఏర్పాటు చేసుకోవాలని,పంట కాపుగా వెళ్లే రైతులు నిప్పును వెలిగించుకోవాలని ఆయన కోరారు.

## ఈనెల 10న అప్రెంటిస్షిప్ మేళా



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈ నెల 10న ప్రధానమంత్రి అప్రెంటిస్షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కే, జయమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐటిఐలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు, https://www.apprenticeship.gov.inలో రిజిస్ట్రేషన్ చేసుకొని, నిజధ్రువపత్రాలతో అప్రెంటిస్ షిప్ మేళాకు హాజరుకావాలన్నారు, మరిన్ని వివరాలకు 7893122605, 8096402785 సంప్రదించాలని ప్రిన్సిపల్ జయమ్మ కోరారు.

## ప్రజావాణి లో స్వీకరించిన అర్జీలను త్వరగా పరిష్కరించాలి.

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి(కలెక్టరేట్) కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 73 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు దరఖాస్తులను పెండింగ్ లో నుంచకుండా తేరగా పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆమె తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ పలు అంశాలపై సూచనలు చేశారు.ఆయా శాఖల జిల్లా అధికారులు వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, కె. జి.బి.వి లను నెల మొదటి వారం లో తనిఖీ చేసి విద్యా ఐ అప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. వానాకాలం పంట కొనుగోలుకు సంబంధించి ఐ కె.పి,పి. ఏ .సి ఎస్ ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కనీస సౌకర్యాలను,కొనుగోలు కేంద్రాలలో కావలసిన సదుపాయాలు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రారంభించాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంపై మండల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకొనని లబ్ధిదారులను రద్దు చేసి వారి స్థానంలో స్థానిక శాసన సభ్యులతో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించి కొత్త గా ప్రతిపాదనలను పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజురీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదు. 2023-2024 విద్యాసంవత్సరం 2100కోట్లు, 2024-2025 విద్యాసంవత్సరం 2100 కోట్లు, 2025-2026విద్యాసంవత్సరం 2200 కోట్లు మొత్తం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వాలసిన ఫీజులు, అలాగే గత ప్రభుత్వం హయంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నాయి. మొత్తం 10,500 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటిలో దసరా కంటే ముందు ప్రభుత్వం యాజమాన్యాలు సమ్మె సందర్భంగా చర్చలు జరిపి దసరాకు 300 కోట్లు, దీపావళి 900 కోట్లు నవంబర్ నెలలో 300 మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వాటిలో 300కోట్లు చెల్లించారు. మిగతా బకాయిలు చెల్లించలేదు.ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలలో, హాస్టల్స్ ఫీజులను కూడా వారే చెల్లిస్తున్నారు. ఇంకోప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్ళాలి. కావున మీరు ప్రభుత్వంతో చర్చించి ఫీజులను విడుదల చేయించేలాగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎన్. శ్రీనివాస్ రెడ్డి కు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ,ప్రభుత్వం ఈ అంశం పైన చర్చ చేస్తుందని వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు గత ప్రభుత్వం మాపై భారాలు మోపి అప్పులు వడ్డీ కట్టలేకే సరిపోతుందని అన్నారు .ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యపై మరల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ ,ఉపాధ్యక్షులు నందు ,నాయకులు ప్రశాంత్ ,ఈశ్వర్ ,జహాన్ ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో రేవంత్ సర్కార్ కక్ష సాధింపు: బీఆర్ఎస్

### - ప్రైవేటు కళాశాలల బంద్‌కు గద్వాల జిల్లా బీఆర్ఎస్వి సంపూర్ణ మద్దతు



**ఐజ సూర్యన్యూస్:** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పట్లకక్ష సాధింపు వైఖరిని అవలంబిస్తోందని బీఆర్ఎస్వి తీవ్రంగా విమర్శించింది. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఇచ్చిన బంద్‌కు జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్వీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్వీఎం డిగ్రీ కళాశాల వద్ద ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు మద్దతుగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 15 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ. 8500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా సంస్థలకు గ్రీన్ ఛానల్ ద్వారా బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి మోసం చేసిందని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో, విద్యార్థులు తమ టీసీలు (బదిలీ ధృవపత్రాలు), సర్టిఫికెట్స్ (ధృవపత్రాలు) పొందడానికి తల్లిదండ్రులు ఆస్తులు తాకట్టు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ నిధులు రాకపోవడంతో ప్రైవేటు యాజమాన్యాలు అప్పులు (ఫైనాన్స్) తెచ్చి ఉద్యోగులకు జీతాలు చెల్లించాల్సి వస్తోందని తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడుగుతున్నారనే కక్షతో ప్రభుత్వం ప్రైవేటు కళాశాలలపై విజిలెన్స్ (నిఘా) దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని కురువ పల్లయ్య ఖండించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సుమారు 1.5 లక్షల మంది సిబ్బంది కూడా జీతాలు సకాలంలో అందక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని బీఆర్ఎస్వి తరపున డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల చేసే వరకు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎం సంస్థ అధినేత నారాయణ గౌడ్, ఎల్ఎన్ఆర్ సంస్థ అధినేత భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, అధ్యాపకులు (ఫ్యాకల్టీ), సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత మహిళా జట్టు ఘనవిజయం : సిపిఎస్ పాఠశాలలో విద్యార్థుల సంబరాలు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మహిళా వరల్డ్ కప్ 2025లో హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత మహిళా క్రికెట్ జట్టు విశ్వవిజేతగా నిలవడంతో స్థానిక సిపిఎస్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం హర్షాతిరేకాలతో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం గుర్నాథ్ మాట్లాడుతూ మహిళా క్రికెటర్లు చూపిన పోరాటం దేశాన్ని గర్వపడేలా చేసింది. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న తీరును ఈ విజయం మరోసారి రుజువు చేసింది అని పేర్కొన్నారు. హార్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలో స్మృతి మంధన, షాఫాలి వర్మ, దీప్తి శర్మ, జమీమా రోడ్రిగ్స్ లు అద్భుతంగా రాణించి జట్టును గెలుపు బాటలో నడిపినట్లు తెలిపారు. ఈ విజయం దేశంలోని ప్రతి యువతికి స్ఫూర్తినిస్తుందని, రానున్న రోజుల్లో మరిన్ని మహిళలు క్రీడారంగంలో ముందుకు రావడానికి ఇది మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, గోపాల్, శిరీష, అనిల్, స్వీపర్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ జెండాను ఊపుతూ నినాదాలు చేశారు.

## మళ్లీ వాన గండం..ధాన్యం జరభద్రం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఇటీవలే మొంథా తుఫాన్ కారణంగా మండలంలోని పలు గ్రామాలలో రైతుల చేతికొచ్చిన పంటలు నీట మునిగి విలవిలలాడారు.ఆ తుఫాన్ నుంచి రైతన్నలు ఇప్పుడిప్పుడే మెల్లమెల్లగా కోలుకుంటున్నారు.కాగా మళ్లీ వాన గండం రానుంది.తెలంగాణ రాష్ట్రంలో మరోసారి వర్షాలు పడనున్నాయని.హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఈ మేరకు కొత్త హెచ్చరికలు జారీ చేసింది.విదర్భ,పక్కనే ఉన్న మరాఠ్వాడా ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల గాలి సుడిగుండం కారణంగా,తెలంగాణ రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో.మండల రైతన్నలు తమ ధాన్యాన్ని జరభద్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ఏఎంసీ చైర్మన్ హరలింగం పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే దశలో,తుఫానుతో అకాల వర్షాలు కురవడంతో రైతన్నలకు తీరని నష్టం జరిగే అవకాశం ఉన్నందున.పొలాల వద్ద లేదా కళ్లాలలో ఆరబెట్టిన ధాన్యం ఉంటే,ఆ ధాన్యాన్ని వెంటనే సురక్షితమైన ప్రాంతాలకు తరలించుకోవాలని,ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## బీసీ లకు 42% రిజర్వేషన్లకై తహసీల్దార్ కు వినతిపత్రం



**మదనాపురం సూర్య:** బీసీ లకు 42% విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుల తిమ్మిదవ షెడ్యూల్ చేర్పు మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురుంచి రాష్ట్ర బీసీ రిజర్వేషన్ సాధన సమితి పిలుపు మేరకు కొత్తకోట మండల కేంద్రం లోని తహసీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌనికాడి రాములు యాదవ్ మాట్లాడుతూ రాబోయే శీతకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వనపర్తి జిల్లా జేఏసీ నాయకులు డేవిడ్ రాజ్, నత్తి సుధాకర్ మహారాజ్, హోటల్ కురుమూర్తి యాదవ్,టికే కురుమన్న (రిటైర్డ్ తహసిల్దార్) నాగరాజు యాదవ్,నిక్సన్, గౌనికాడి. రామకృష్ణ యాదవ్, శివశంకర్ యాదవ్, వెంకటన్న గౌడ్, బాలు ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, జింక.గిరి ముదిరాజ్, విజయ్ కుమార్ రజకరాజ్, రఘు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు కేంద్రంలో క్రీడాకారులు ఇబ్బందులు



మద్దూరు సూర్య న్యూస్: మద్దూరు మున్సిపాలిటీ పరిధిలోని బ్యాడ్మింటన్, వాలీబాల్ క్రీడాకారులు ఇండోర్ స్టేడియం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో మరియు వేసవిలో సరైన మైదానం లభించక క్రీడాభ్యాసం చేయడంలో అవరోధాలు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణం స్పందించి, మద్దూరులో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడాకారులు విజ్ఞప్తి చేశారు.

## భారత మహిళల జట్టుకు అభినందనలు



**మద్దూరు సూర్య న్యూస్ :** అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచకప్ గెలిచిన భారత మహిళల జట్టుకు పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పెదిరిపహాడ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అ బి, న ం ద న ల ు తెలియజేశారు. విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణవేణి కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రాజారత్నం, శబరీ, రవీందర్ నాయక్, రవీందర్, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌జీహెచ్ఎంఏ సంయుక్త విద్యార్థి పోటీలలో ఉత్తనూరు పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ



**ఐజ సూర్య న్యూస్ :** టి-శాట్ తెలంగాణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం (టీఎస్‌జీహెచ్ఎంఏ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వార్షిక విద్యార్థి పోటీలు %-% 2025 (సీజన్-1)లో ఉత్తనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. మండలంలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల (6వ తరగతి నుండి 10వ తరగతి వరకు) విద్యార్థులకు ఈ పోటీలను ఉప్పలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ పోటీలలో ప్రతి పాఠశాల నుండి బాలవక్త (ఉపన్యాసం)కు ఒక విద్యార్థి, వ్యాస రచనకు ఒక విద్యార్థి, మరియు క్విజ్ (ప్రశ్న %-% జవాబు)కు ఐదుగురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తనూరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సాధించిన స్థానాలు వివరాలు కింద ఇవ్వబడ్డాయి.విభాగం,విజేత పేరు,పాఠశాల/తరగతి,బహుమతి స్థానం వ్యాస రచన,పవిత్ర,ఉత్తనూరు జెడ్పీహెచ్ఎస్,ప్రథమ బహుమతి (మొదటి స్థానం) బాలవక్త (ఉపన్యాసం),కే. ఉమేశ్వరి,ఉత్తనూరు జెడ్పీహెచ్ఎస్ (9వ తరగతి),ద్వితీయ బహుమతి (రెండవ స్థానం) సమూహ క్విజ్,హరినాథ్ గౌడ్ బృందం,ఉత్తనూరు జెడ్పీహెచ్ఎస్,ప్రథమ బహుమతి (మొదటి స్థానం) వ్యక్తిగత క్విజ్,ఎం. అమ్రేష్ (41/50 మార్కులు),9వ తరగతి,ప్రథమ బహుమతి (మొదటి స్థానం) వ్యక్తిగత క్విజ్,కె. రాజేశ్వరి,10వ తరగతి,ద్వితీయ బహుమతి (రెండవ స్థానం) వ్యక్తిగత క్విజ్,ఎస్. కిషోర్,10వ తరగతి,తృతీయ బహుమతి (మూడవ స్థానం) ఈ కార్యక్రమానికి కన్వీనర్ (నిర్వాహకులు)లుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తనూరు ప్రధానోపాధ్యాయులు ఏ. సోమశేఖర్ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉప్పల డి. బలరాం వ్యవహరించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం భార్య చావుకు కారణమైన వ్యక్తికి ఏడేళ్ల జైలు శిక్ష



**గద్వాల సూర్య న్యూస్ :** అదనపు కట్నం కోసం భార్యను మానసికంగా, శారీరకంగా వేధించి ఆమె ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన నిందితుడికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 2,500 రూపాయల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్స్ కోర్టు తీర్పును వెల్లడించింది. వివరాల్లోకి వెళ్తే కర్నూలు జిల్లా కేంద్రానికి చెందిన మల్లికా అలియాస్ రమ్య (వయసు 22 సంవత్సరాలు) ను జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం సింగవరం గ్రామానికి చెందిన చాకలి హరికృష్ణ కు పది తులాల బంగారం కట్నంగా ఇచ్చి 27.03. 2022న వివాహం జరిపించారు. ప్రస్తుతం వారికి ఆరు నెలల బాబు ఉన్నాడు. పెళ్లి జరిగిన కొత్తలో బాగానే ఉన్నా సంవత్సరం తర్వాత నుండి అదనపు పట్నం తీసుకురావాలని శారీరకంగా మానసికంగా వేధిస్తున్నాడని, గతంలో సింగవరం గ్రామ పెద్దలు సమక్షంలో పంచాయతీ పెట్టి భార్యాభర్తలకు సర్ది చెప్పి పంపించారు. అయినా తీరు మార్చుకోని భర్త హరికృష్ణ వేధింపులు భరించలేక 20వ తేదీ మే 2023న అదనపు కట్నం కోసం జరిగిన గొడవలో భర్త వేధింపులు భరించలేక మల్లికా అలియాస్ రమ్య ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పు అంటించుకుంది. అదనపు కట్నం కోసం తన కూతురు మరణానికి కారణం అయిన హరికృష్ణపై చెట్టరీత్యా చర్య తీసుకోవాలని రమ్య తండ్రి అలంపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఇస్తే మహేందర్ కేసు నమోదు చేయగా అప్పటి డి.ఎస్.పి రంగస్వామి ఇన్వెస్టిగేషన్ చేసి విచారణ పూర్తి అయ్యాక కోర్టులో చార్జిషీట్ వేయడం జరిగింది. కోర్టులో ట్రయల్ నడుస్తున్న సమయంలో డిఎస్పి వై మొగిలయ్య పర్యవేక్షణలో అలంపూర్ ఎస్సై వెంకటస్వామి సాక్షులను విచారించి అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా, పూర్వాపరాలను విన్న ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్స్ కోర్టు నిందితుడు హరికృష్ణకు 03.11.2025 న ఏడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 200500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన అధికారులు ఇన్వెస్టిగేషన్ అధికారి డిఎస్పి మొగిలయ్య, సిఐ రవిబాబు, ఎస్సై వెంకట స్వామి, పి పి వినోద్ కుమార్ మరియు కోర్టు డ్యూటీ అధికారులు, ఎస్సై జిక్కి బాబు, ఏఎస్ఐ ప్రసాద్, కానిస్టేబుల్ మా భాష లను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

## 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి

### - ఐజ తహసీల్దార్‌కు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ వినతి



**ఐజ సూర్య న్యూస్ :** విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్స్ సాధన కమిటీ మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం ఐజ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రధాన డిమాండ్లు విద్య, ఉద్యోగ మరియు స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలి. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా, ఈ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. దీని ద్వారా రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని, భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలని నాయకులు డిమాండ్ చేశారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన నాయకులు మాట్లాడుతూ, బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా ఇంకా వెనుకబడి ఉన్నాయని, వారికి సరైన అవకాశాలు కల్పించడం ద్వారానే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు నాగర్దొడ్డి వెంకటరాములు, మల్లికార్జున్, కురువ పుల్లయ్య, కిరణ్, జోష్ మహారాజ్, కృష్ణ మహారాజ్, సునీల్ మహారాజ్, భరత్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ తమ డిమాండ్లను వెంటనే ఉన్నతాధికారులకు పంపి, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివా రెడ్డి



**దామరగిద్ద సూర్య న్యూస్ :** వివిధ గ్రామాలలో ఎనిమిది ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్‌సదాశివరెడ్డి ప్రారంభించారు.కందెన్ పల్లి, అయ్యావారి పల్లి, చాకల్ వాని పల్లి ,ఆశన్ పల్లి ,లోకుర్తి, నర్సాపూర్ ,అన్నసాగర్, మొగల్ మడ్క లలోప్రారంభించి, ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు తో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, ఏమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ వెంకటప్ప, జిల్లా కోఆప్షన్ మెంబర్ ఖాజా మియా, తహశీల్దార్ తిరుపతయ్య,ఎంపీడీవో సాయి లక్ష్మి,అగ్రీకల్చర్ ఏయిఓలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, విఓఏలు, సెర్ప్ సిబ్బంది వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

### - రైతులు ఎవరు కూడా దళారుల చేతుల్లో మోసపోవద్దు
### - కౌకుంట్ల మండలఅధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు



**దేవరకద్ర సూర్య న్యూస్ :** రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని కౌకుంట్ల మండల ప్రముఖ నాయకులు అన్నారు. సోమవారం దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి. అదేవిధంగా కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన 9 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంలో లబ్ధిదారులు ఎన్నో ఏండ్ల సొంతింటి కల నెరవేరింది అంటూ ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ మంజూరు చేసిన దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు. తదనంతరం కౌకుంట్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ ,చెక్కులు పంపిణీ చేసిన రాఘవేందర్ రెడ్డి,అరవింద్ కుమార్ రెడ్డి, కిషన్ రావు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, సీఈఓ శ్రీనివాస్, ఏవో శివకుమార్, ఏఈవోలు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జీఎంఆర్



**అడ్డాకుల, సూర్య న్యూస్:** తెలంగాణ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జిమధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం అడ్డాకుల మండలపరిధిలోని శాఖపూర్, రాచాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు.కొనుగోలు కేంద్రాలలో కనీస మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించినట్లు, సన్నరకం వడ్లకుమద్దతుధరతో పాటు క్వింటాలు కు 500 రూపాయలు అదనంగా అందించనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పారిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, రైతుల తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు.

## ప్రభుత్వాసుపత్రిలో ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాలు దోచుకుంటున్న కాంట్రాక్టర్ : ఏజెన్సీ రద్దు



**సూర్య వనపర్తి ప్రతినిధి:** వనపర్తిలో మెడికల్ కాలేజీ ఏర్పడ్డ తర్వాత వైద్య విద్య విధాన పరిషత్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏజెన్సీల ద్వారా అవుట్ సోర్సింగ్ కార్మికులను నిర్మించుకొని వారికి జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. అందులో భాగంగానే వనపర్తిలోని ఓ ఏజెన్సీ అక్రమాలకు పాల్పడితే, స్పందించిన అఖిల పక్ష ఐక్య వేదిక జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఆరోపించారు.ఈ మధ్యన తగు సాక్షాదారాలతో ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే కలెక్టర్ ఏజెన్సీ రద్దు చేయడం జరిగిందన్నారు. ఇన్నాళ్లు దోచుకున్న ప్రభుత్వ సొమ్మును కార్మికుల పొట్టకొట్టిన సొమ్మును రికవరీ చేయవలసిందిగా అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.స్పందించిన కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపిన వారిలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, యాదయ్య, బొడ్డుపల్లి సతీష్ రామస్వామి, రవి, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసిన మార్కెట్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు



**దేవరకద్ర సూర్య న్యూస్ :** రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని. దేవరకద్ర మండల మార్కెట్ చైర్మన్ కథలప్ప మండల అధ్యక్షులు అంజలి రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పారిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని, రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు. సోమవారం దేవరకద్ర మండలం చౌదర్ పల్లి, నాగారం, గ్రామలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ హనుమంత్ రెడ్డి, నాగరం పిఎసిఎస్ చైర్మన్ రవీందర్ రెడ్డి. అగ్రికల్చర్ ఏఈఓ రాజేష్, సరోజ సి.సి. వివో ఏ రైతులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేయాలి

- ఈ ఏడాది ఎనిమిది మాదక ద్రవ్యాల కేసులు నమోదు
- కల్లులో అల్ప్రాజోలం మత్తు పదార్థం వినియోగాన్ని కట్టడి చేయాలి : అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్



**సూర్య వనపర్తి ప్రతినిధి:** వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి రవాణా, గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ఎనిమిది కేసులు నమోదైనట్లు తెలిపారు.స్పందించిన అదనపు కలెక్టర్ జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరగకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని సూచించారు.గంజాయి సాగు పై వ్యవసాయ విస్తర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఓ ల పై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు.మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల శిక్షణ పొందిన పోలీస్ శునకాల ద్వారా మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు అనుమానం ఉన్న ప్రతి చోట తనిఖీలు చేయాలన్నారు .అదేవిధంగా జిల్లాలోని కల్లు దుకాణాలపై నిఘా ఉంచాలని, మైనర్లకు చిన్న పిల్లలకు కల్లు ఇవ్వకుండా దుకాణదారులకు సూచన చేయాలన్నారు. కల్లులో అల్ప్రాజోలం అనే మత్తు పదార్థం వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తే జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

- జూబ్లీహిల్స్‌లో ప్రజలు బిఆర్ఎస్ విజయాన్ని కోరుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం
- బిఆర్ఎస్ విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తున్న కొల్లాపూర్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని బీఆర్ఎస్ నాయకులు సక్రమ వ్యూహరచనకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గణేష్ రావు, రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీ బలం పెంచే చర్యలు, స్థానికనాయకుల సమన్వయం, బూత్‌స్థాయిలో కార్యకర్తల చైతన్యాన్ని పెంపొందించే దిశగా విస్తృతంగా చర్చలు జరిగినట్లు సమాచారం. హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు భారత రాష్ట్ర సమితి విజయాన్ని కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుకు, నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి, పార్టీ అభ్యర్థిని గెలిపించే దిశగా కృషి చేస్తాం అని తెలిపారు .కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కమలేశ్వర్‌రావు, గణేష్‌రావు, కట్ట రాజగౌడ్, గుజ్జుల పరమేష్, యాపట్ల ప్రసాద్ రావు, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు రిటైర్డ్ టీచర్ ఆనంద్ జ్యోతి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనగా, కార్యాలయం సందడిగా మారింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు : రూరల్ ఎస్సై రాముడు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అశోక్, సంతోష్ అనే ఇద్దరు వ్యక్తులు పిలిగుండు తండా నుండి లింగంపల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే లింగం పల్లి శివారులో 2 ట్రాక్టర్ లను పట్టుకొవడం జరిగింది అని, అలాగే బొమ్మన్ పాడు నుండి కోటకొండ కు అక్రమంగా ఇసుక తరలిస్తుంటే ఒక ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నారాయణపేట రూరల్ ఎస్సై రాముడు తెలిపారు. నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**మక్తల్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పారేవుల గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ గవినోళ్ల రాధమ్మ, మంత్రివర్యుల సోదరుడు వాకిటి శేషగిరి ప్రారంభించారు. వరికి మద్దతు ధరతో పాటు,ఐదు వందల రూపాయల బోనస్ కూడా ప్రజా ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ శాలంబిన్ ఓమర్, ఫయాజుద్దీన్, ఏఈఓ విజయ్, మాజీ సర్పంచ్ మనివర్ధన్, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, వసంత్ రెడ్డి, నాగరాజ్ గౌడ్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757